## పీకలదాకా తాగి ప్రాణం పోగొట్టుకున్నాడని అందరూ అంటున్నా ఒప్పుకోని అతనికి తెలిసిన రహస్యం ?




# మిస్టీరియస్ డెత్

మండు వేసవి. మిట్టమధ్యాహ్నం—సరిగా రెండుగంటల సమయం.

ఎండ వానలా కురుస్తుంటే—తడిసి ముద్దయి (చెమటతో) కనబడిన నీడకోసం జనం ఎగబడుతున్న సమయం.

డబ్బున్న మహారాజులు హాయిగా ఎయిర్ కండిషన్ రూమ్స్‌లో కాలక్షేపం చేస్తున్న సమయం

అయితే అప్పుడే హోటల్ స్వామాట్ ఎ.సి. రూమ్‌నుంచి బయటకు రాబోతున్న డిటెక్టివ్ కృష్ణకు ఆశ్చర్యం కలిగించిన సంఘటన—

హడావిడిగా లిఫ్ట్‌వైపు నడుస్తూ కన బడ్డాడు సబ్ యిన్‌స్పెక్టర్ రాఘవ.

"హలో! ఏమిటి-వేసవి విడిది అను కున్నావా? పైకి వెళుతున్నావ్!" కృష్ణ పలకరించాడు

ఉద్యోగ అనుబంధం, స్నేహబంధం, అంతకుమించిన ఆత్మీయత, పరస్పర అనురాగం—అలాంటిది వాళ్ళ యిద్దరిదీను.


"ప్రొద్దుటనుంచీ ఎక్కడ దాక్కున్నావ్ మహాశయా? నేను చెమటలు కక్కుతుంటే కంటికి నల్లపూసవై పోయావు" రాఘవ.

"గుంటూరులో ఓ కేసు విషయం గురించి వెళ్ళి యిప్పుడే ఓ అరగంట క్రితం దిగా! సరే, ఏమిటి ఈ టైమ్‌లో యీ హడావిడి?"

"పదపద చూద్దువుగాని. నాకు కాలు చెయ్యి ఆడటంలా—ఇటీజ్ ఎ మిజరబుల్ బట్ మిస్టీరియస్ డెత్!"

"ఏం కథ?"

"మనకు మామూలు కథే!"



"అంటే?" అలవోకగా చూశాడు కృష్ణ

"ఇక్కడ రూమ్ నంబరు యిరవై నాలుగులో రక్తపు మడుగులో ఓ ధనికుడు అనామకుడిగా మునిగిపోయాడు"

"ఓ-ఐసీ!"

"యు కెన్ సీ-రాదర్- యు మస్ట్ సీ" యిద్దరు లిఫ్ట్ చేరుకున్నారు.

ఇరవైనాలుగో నంబరు రూమ్‌లో దృశ్యం చూసి చకితులైనారు అందరూను.

మహేంద్ర ఫైనాన్స్ కార్పొరేషన్ పార్ట్‌నర్ రక్తపుమడుగులో మంచం ప్రక్కగా బోర్లపడి వున్నాడు. పగిలిన సోడాబుడ్డి మొన ఛాతీ ఎడమభాగంలో చొచ్చుకుని వుంది

అప్పటికే ఫింగర్‌ప్రింట్సుకోసం గాలిం

చటం ఫొటోలు తీయటం జరిగిపోయింది.

జరిగిన విషయం ఏమంటే క్రితం సాయంత్రం ఆ రూమ్ని మహేంద్ర ఫైనాన్స్ కార్పొరేషన్ పార్ట్నర్ కై రిజర్వు చేసాడు ఓ కుర్రవాడువచ్చి మరి రాత్రి ఎప్పుడు చేరాడో ఆ పార్ట్నర్! అయితే ప్రక్క టేబుల్ మీద ఓ రెండు ట్రిపుల్ యక్స్ ఖాళీబాటిల్స్ కొన్ని ఖాళీ సోడా బుడ్డీలతోపాటు కొంత తినుబండారం మిగిలింది ఆ శవంతోపాటు

బహుశా త్రాగినమైకంలో పగిలిన సోడాబాటిల్ పై దొర్లిపడటం మూలంగా అదే తీవ్రమైన గాయం- బలీయంగా ఛాతీ ఎడమభాగంలో గుండెలోకి చొచ్చుకొని పోవటం మూలంగా చావు మూడిందని అప్పట్లో పంచనామా ప్రకారం అనుకోవాల్సివచ్చిందిట.

"అసలు యీ విషయం-యిలా శవం గురించి ఎవరు తెలియబర్చారు?" కృష్ణ ఏదో తీక్షణంగా చూస్తూ ఓ ఖాళీ సోడా బాటిల్ని నేలమీదకు విసిరికొట్టాడు-అది దొర్లి ముక్కలై ప్రక్కకు చారిగిపడింది.

"పదిగంటలైనా రూమ్లోనుంచి ఏమీ కావాలని అడగకపోయేటప్పటికి-హోటల్ బాయ్-పసిగట్టుకుని కాలింగ్ బెల్లునొక్కాడు అయితే ఎంతసేపటికీ రూమ్ తెరరకపోయేటప్పటికి-అనుమానం వేసి ప్రొప్రయిటర్తో చెప్పాడు-ఆయన వచ్చి-రూమ్ డూప్లికేట్ కీతో తెరిచిచూచి భయభ్రాంతుడైనాడు. కారణం-యీ దృశ్యమే! వెంటనే నాకు ఫోనుచేసాడు. యిక నీకోసం ప్రయత్నించి నీజాడ తెలియకపోయేసరికి - రంగంలోకి దూకాం మొబైల్ ఫొరెన్సిక్ యూనిట్ సహాయంతో యింతవరకు-ఓ కొలిక్కి లాక్కొచ్చా-యిక బాడీని పోస్టుమార్టమ్కి పంపాలి" రాఘవ చెప్పుకుపోతున్నాడు.

అయితే కృష్ణ మాత్రం అలసటగా వున్నా ఆత్రంగా - ఆతురతతో - ఆశగా ఆ శవాన్ని-అది పడివున్నతీరును చూస్తూ-

"పక్క నీ మాత్రం నలిగినట్లు లేదు కదూ?"

"ఒరే వొక్కడే వుంటే-జంటలేందే! ఎలా నలుగుతుందిరా?" అంత విషమ పరిస్థితిలోనూ జోక్ వేశాడు రాఘవ.

"అవును కో-అయినా దాని వెనుక కొంత మిస్టరీ వుండి వుండాలి! సరే-యీ పోజులో- యీ యాంగిల్లో-క్లోజప్లో మరో ఫొటో తీయమను—తర్వాత పోస్టు మార్టమ్కి పంపు-అన్నట్లు-శవాన్ని ఎవరూ కదపలేదుగా?" కుతూహలంగా అడిగాడు కృష్ణ

లేదు-అసలు శవాన్ని తాకిలేదు-అయినా సింపుల్ అనుకుంటూ ఎక్కడా ఫింగర్ ప్రింట్స్ లేవు-అందుకే త్రాగిన మైకంలో తూలి పగిలిన సోడా బాటిల్ మీద పడటం మూలంగా తీవ్రమైన గాయం అయుంటుంది. ఆయువు మూడింది. అందుకే ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేం!" వేదాంత ధోరణిలో అన్నాడు రాఘవ

"పోలీసు వాళ్ళకి వేదాంతం అబ్బితే యిక అయినట్లే-అయినా మీ ప్రొసీజర్ ప్రకారం పోస్టు మార్టమ్కి ఏర్పాటు చెయ్యి. అయితే—కొంచెం సీనియర్ మెడికల్ ఆఫీసర్తో—అనుభవశాలితో యిది చేయించు—ఎందుకైనా మంచిది!" సంహా

గాను-సజెషన్‌గాను అంటూ నే- వెను తిరిగాడు కృష్ణ

"ఆనె ఎక్కడికి తిరిగి పునః దర్శనం" రాఘవ డీలాగా అంటూంటే—భుజం తట్టుతూ

"ఈ కేసు అయేవరకు నా పర్శనల్ వర్క్ పోస్ట్ ఫోన్ చేసుకుంటా సరేనా—అయితే కొంతకాలం నీకు కనబడక పోవచ్చు-" అంటూనే బయటకు నడిచాడు కృష్ణ

* * *

ఆనవాయితీ ప్రకారం రొటేషన్ ప్రకారం చేయవల్సిన డాక్టరుచేత కాకుండా సీనియర్ మెడికల్ ఆఫీసర్‌తో పోస్టు మార్టమ్ చేయించగలిగాడు రాఘవ

అయితే ఆ సాయంత్రం కృష్ణ జాడ లేదు

* * *

మహేంద్ర కార్పొరేషన్ ఆఫీసంతా గందరగోళంగా వుంది-చనిపోయిన వ్యక్తి సూర్యం—ఆ కార్పొరేషన్‌కి పార్టనరే అయినా-ఆఫీసుపని-బ్రాంచి పని చూస్తూ హైదరాబాద్‌లో వుండేవాడు ఆ రోజు ఆఫీసు పనిమీద అక్కడకు వస్తాడని అక్కడి పార్టనర్ ప్రకాశరావు అన్ని ఏర్పాట్లు చేయించి పనిమీద మచిలీపట్నం వెళ్ళాడు-రాత్రికి తిరిగి వచ్చినా రాలేక పోయినా సూర్యంకి లోటు రాకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి క్రితం సాయంత్రం మచిలీపట్నం వెళ్ళాడు. వెళ్తున్నట్లు ఆఫీసులో మేనేజర్‌కి చెప్పాడు కూడా

అయితే అలా వెళ్ళిన వ్యక్తి యింత వరకు తిరిగి బెజవాడ చేరుకోలేదుట.

యిది స్వయంగా కృష్ణ వెళ్ళి తెలుసుకున్న విషయం. అందుకే వెంటనే మచిలీపట్నం వెళ్ళి- ప్రకాశరావు ఆచూకీ కూపీ తీస్తే-తీరా జరిగింది తెలుసుకుని ఆశ్చర్యపోయాడు.



## నిద్రరాదు !

మనదేశంలో...మనం తాగే కప్పు కాఫీలో దాదాపు వంద మిల్లీగ్రాముల కెఫేన్ అనే రసాయన పదార్థం ఉంటుంది. అదే ఒకకప్పు టీలో ఎనభై మిల్లీగ్రాముల కెఫేన్ ఉంటుంది కెఫేన్‌కు నిద్రరాకుండా చేసే గుణం ఉండటంవల్లే...విద్యార్థులు పరీక్షల సమయంలో 'టీ'లు విపరీతంగా తాగుతూ...తమ నిద్రను చంపుకొంటూ ఉంటారు. అయితే విపరీతంగా కాఫీ, టీలు తాగితే...మనం చాలా డల్‌గా అయిపోయి, మత్తుగా ఉన్నట్లు అన్పిస్తూ... తలపోటు రావడానికికూడా అవకాశం ఉంది. కాఫీ టీల వాడకం రెండురోజులు మానేస్తే...ఈ లక్షణాలు పూర్తిగా మాయమయిపోతాయి.

—జూపిటర్

ఆఫీసు పనిమీద మచిలీపట్నం చేరుకో గానే కడుపులో తీవ్రమైన నొప్పి రావ డంతో ప్రకాశరావు అక్కడి గవర్నమెంటు హాస్పిటల్‌లో ఎడ్మిట్ అవ్వాల్సి వచ్చింది బహుశా ఎపెండిసైటిస్ అవచ్చునని అర్జంటుగా చేర్పించారు

మందుకేం కొదువ— చేతిలో పైసలు ఉండాలే గాని - అందుకే ఆపరేషన్ అవసరం లేకుండానే కొన్ని గంటల్లోనే కోలు కున్నాడు అయినా అబ్జర్వేషన్‌కని ఓ రెండురోజులన్నా హాస్పిటల్‌లో వుంటే మంచిదని చెప్పినమీదట అక్కడే ఆగిపో వాల్సి వచ్చింది ప్రకాశరావు

యీ ఆసామీకి తీయటంకోసం కొంత శ్రమపడ్డా ఆఖరుకి డిటెక్టివ్ కృష్ణ అక్కడి రెసిడెన్‌షియల్ మెడికల్ ఆఫీసర్‌కి తన ఐడెంటిటీ చూపించి. తనను కూడా అదే వార్డులో చేర్చమన్నాడు. వివరాలు తరు వాత చెబుతాను యిది తప్పదనేసరికి ఏ కారణం లేకుండానే తప్పనిసరిగా అదే వార్డులో కృష్ణను ఎడ్మిట్ చేసారు

రాత్రి సుమారు 9 గం॥ లవుతుంది. డ్యూటీ డాక్టర్ రౌండ్స్ అయిపోయినాయి. ఆర్.యం.ఓ. రౌండ్స్ అయిపోయినాయి. అందరి రోగుల సంగతి అడిగి కావాల్సిన యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి ఎవరి త్రోవన వాళ్లు వెళ్ళారు

యిక వార్డులో సందడి మొదలైంది అక్కడి డ్యూటీ సిస్టర్ వుండే టేబుల్ దగ్గరికి కొందరు రోగులు చేరారు. వాళ్ళ గోడు చెప్పుకున్నారు కృష్ణకూడా కొంత సేపు వాళ్ళతో సంభాషించాడు. అప్పుడే ప్రకాశరావుతో పరిచయం చేసుకుని మాట్లా డాడు. కాసేపయింతర్వాత ఓ ఫ్లాస్కులో టీ తెప్పించి అందరికీ తెప్పించి యిచ్చాడు కృష్ణ

తర్వాత రహస్యంగా డ్యూటీ సిస్టర్‌తో చెప్పాడు—కొంచెం కులాసాగా వుంది—కాల క్షేపానికి కొంచెం హాయిగా వుండటానికి ఏదన్నా మంచి పిక్చరుంటే సెకండ్ షో సినిమా చూచి వస్తానని—యీ విషయం దయచేసి ఎవ్వరికీ చెప్పవద్దని—దానికి తగిన ప్రతిఫలం ఎలాగూ తను హాస్పిటల్ నుంచి వెళ్ళేటప్పుడు ముట్ట చెప్పుకుంటా నని...

యిది సర్వ సాధారణ విషయంగా "యీ రోగుల్తో యిదే చిక్కు. నిన్న ఆలాగే ఆ ప్రకాశరావు వెళ్లాడు - యీరోజు మీరు. యిలా అయితే ఆర్.యం ఓ సర్ ప్రైజ్ చెకింగ్‌కి వస్తే మా గతేమిటి?" అంటూ అర్థోక్తిగా—ఆశగా అంది డ్యూటీ నర్సు

ఆ విషయంలో మీరు నిశ్చింతగా వుండండి. ఆర్.యం.ఓ నా ఫ్రెండు— అందుకే యీ హాస్పిటల్‌లో చేరింది. అయినా యీ విషయం మీకు - నాకు తప్ప ఎవ్వరికీ తెలియదు మీరు చెప్పరుగా! అంటూనే బయటకు నడిచాడు కృష్ణ. అందరూ ఎవరి ప్రక్కలు వారు చేరు కున్నారు. మరి కృష్ణ ఎప్పుడు వచ్చింది ఎప్పుడు పడుకుంది ఎవ్వరూ గమనించ లేదు


ఉదయం పేపరు చూచిన వాళ్ళలో అమితంగా ఆశ్చర్యపోయింది కృష్ణ— ప్రకాశరావు. కారణం మహేంద్ర ఫైనాన్స్ కార్పొరేషన్ పార్టనర్ సూర్యం మరణ

వార్త ఆరోజు పేపర్లో పడటమే! ప్రకాశ రావు అయితే కంటికి మింటికి ఏకధాటిగా ఏడ్చేశాడు. "యితను నా పార్టనర్-అసలు మొన్నటి రోజున యిద్దరం-బెజవాడలో ఆఫీసు విషయాలు మాట్లాడుకోవాల్సింది. అందుకే అతన్ని మొన్నటిరాత్రికి హైదరాబాదు నుంచి పిలిపించింది అయితే నేను ఆ సాయంత్రం యిక్కడకు ఆఫీసు పని మీద వచ్చి-యీ అనారోగ్యం కారణంగా యిక్కడ చిక్కుపడిపోయాను. లేకపోతే ఆ రాత్రి యిద్దరం కులాసాగా హోటల్ రూమ్‌లో కాలక్షేపం చెయ్యాల్సింది. నేనే వుంటే యీ అఘాయిత్యం జరిగివుండేది కాదు. అతను ఓవర్‌గా తాగేవాడు కాదు. ఒక్కడికీ ఏమీ తోచక హెవీగా డ్రింక్ తీసుకుని వుంటాడు" అంటూ ఒబోడిటో మన్నాడు.

డ్యూటీ డాక్టరుతో చెప్పి అప్పటి కప్పుడు డిస్చార్జి చేయించుకుని బెజవాడ ప్రయాణం అవాలనుకున్నాడు.

అప్పుడే కృష్ణ అన్నాడు "యీదారుణ పరిస్థితిలో మీరు ఒంటరిగా వెళ్ళితే ఎలా? నేనూ బెజవాడ వాడినే-నాకూ కొంచెం నెమ్మదించింది పదండి యిద్దరం కలిసే పోదాం" అంటూ ఆర్. యం. ఓ. తో చెప్పి డిస్చార్జి చేయించుకుని ప్రకాశ రావుతో కలిసి బెజవాడ చేరుకున్నాడు కృష్ణ

బెజవాడలో ఎవరి త్రోవన వాళ్ళు విడిపోయారు. అలా బెజవాడ చేరిన కృష్ణ వెంటనే పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి రాఘవను కలుసుకుని ప్రకాశరావుమీద నిఘావేసి



వుంచే ఏర్పాట్లుచేయించి-వివరాలు తర్వాత చెబుతానంటూ హఠావిడిగా పోలీస్‌స్టేషన్ నుంచి బయటకునడిచాడు రాఘవతో కలిసి.

* * *

డాక్టరుగారి సమక్షంలో రాఘవ-కృష్ణ ఆతృతతో కూర్చుని వున్నారు.

పోస్ట్‌మార్టమ్ వివరాలు రాబట్టాలి-అయితే "విసిరా కెమికల్ ఎగ్జామినర్‌కి పంపామని-ఆ రిపోర్టు వచ్చేవరకు పూర్తి సమాచారం-ఫైనల్ వాపీనియన్ యివ్వలేనని" నిర్మొహమాటంగా చెప్పాడుపోస్ట్‌మార్టమ్ చేసిన డాక్టర్.

"అవుననుకోండి-అది మీ ధర్మం-కాదనను-బహుశా-చనిపోయిన వ్యక్తి తాగిన మైకంలో వుండి వుంటాడు-అయినా ఆ గాయం గూర్చి-దాని మెజర్‌మెంట్స్-ప్రిలిమనరీ రిపోర్టు యిస్తే-మాకు యిన్‌వెస్టిగేషన్‌కు కొంత వుపయోగపడు తుంది...అందుకని..." సందేహంగా అడిగాడు రాఘవ.

"అయితే మీకు క్వొశ్చనరీ యిస్తే...రిప్లై యివ్వొచ్చుగా-అది అయినా ఫరవా లేదు" అందించాడు కృష్ణ

"ఓ యస్-దానికేం అభ్యంతరంలేదు" డాక్టర్ రాఘవ చెవిలో ఏదో వూదాడు కృష్ణ

"డాక్టర్ జీ-ఛాతీమీద గాయం వొకటే కదూ-అదే ఫాటల్ యింజురీ అవ్వొచ్చా-ఆ గాయం వివరాలు-కొలతలు యిస్తే-మంచిది"

"అవును-అదే ఫాటల్ యింజరీ-బహుశా కెమికల్ ఎగ్జామినర్ రిపోర్టు రావటానికి కొంచెం టైమ్‌పడుతుంది-అయినా-తాగినా-చావు మాత్రం యీ గాయం మూలంగానే-అయితే గాయం-జాగ్రత్తగా పరిశీలించాను-గాయం 2 1/2" × 3/4" × 3/4" వుంది అందుకే గుండెలోని ప్రధానమైన లెఫ్ట్ వెంట్రికల్‌ని చీల్చుకుని పోయి రక్తం కారటంతో ప్రాణం పోయింది. అయితే ఆ గాయం పై భాగంలో చర్మంమీద కొంచెం ప్రక్కకు కొంచెం యాంగిల్లో చిన్న యిన్సైజ్‌డ్ యింజురీ వుండటమే గాకుండా-యీ గాయంలోనికి దిగబడిన గాజు పెంకు ఆశ్చర్యంగా రెండు అంగుళాల లోతుకు మాత్రమే దిగబడి వుంది. యిదే కొంచెం తికమకగా వుంది. అందుకే యింకా స్టడీ చేస్తున్నా-ఫైనల్‌గా రిపోర్టు యిచ్చేముందు యివన్నీ పరిగణలోనికి తీసుకోవాలి" సిగరెట్టు పొగ సుతారంగా వదులుతూ అప్పుడే బాయ్ తెచ్చిన కాఫీని యిద్దరికీ ఆఫర్ చేసి-తనూ తీసుకున్నాడు.

"థాంక్యూ డాక్టర్-మీకు శ్రమ యిచ్చాం-రిపోర్టు సాధ్యమైనంత త్వరలో పంపండి" అంటూ రాఘవ, కృష్ణ బయటపడ్డారు.

మౌనంగా స్టేషన్‌కి చేరుకోగానే నుదురు చిట్లించి ఓ నిమిషం ఆలోచించి వున్నట్లుండి అన్నాడు కృష్ణ "రాఘవా-యు కెన్ అరెస్ట్ దట్‌రోగ్ ప్రకాశరావ్ - అదే మహేంద్ర ఫైనాన్స్ పార్టనర్" విన్న రాఘవ నిశ్చేష్టుడైనాడు.

"అనుమానమా ?"

"నువ్వు చెబుతుంటే !"

"యస్-హి యీజ్ ది మర్డరర్-నో డౌట్ యిద్దరూ కలిసి వ్యాపారం చేసారు.

లాభాలు బాగానే వచ్చాయి-మొన్నటి రోజున ఎకౌంట్స్ చూసుకుని ఎవరి షేర్ వాళ్ళు తీసుకోవాల్సిన రోజు-అందుకే సూర్యం హైదరాబాద్ నుంచి బెజవాడ వచ్చింది. అయితే ప్రకాశరావుకి దుర్బుద్ధి పుట్టింది. సూర్యాన్ని లేకుండా చేస్తే-ఆస్తి అంతా తన స్వంతం అని ఆలోచించాడు. పథకం చాల పకడ్బందీగా వేసాడు. హోటల్ స్కామాట్‌లో యిద్దరూ కలిసే బాటిల్ ఓపెన్ చేసారు-అయితే తను తాగుతున్నట్లు నటించి సూర్యంను నాక్ అవుట్ చేసి చాకుతో పొడిచాడు ప్రకాశరావు అయితే వెంటనే చాకుని లాగి-ఓ సోడాసీసా పగులగొట్టి దాన్ని చాకుతో అయిన గాయంలోనికి దూర్చాడు అయితే యిది మందపాటిది అవటం-హడావిడిలో చాకు దిగినంత లోతుకు దూరలేదు. తెలివిగా ఆ విధంగా నేలమీద పడేసి కామ్‌గా జారుకున్నాడు"

"మరి ప్రకాశరావుగారు మచిలీపట్నం వైద్యశాలలో ఎడ్మిషన్‌లో వుంటే?"

"అదే గమ్మత్తు-యిది ప్రాక్టికల్‌గా స్టడీ చేశాను-నిన్న నేనూ మచిలీపట్నంలో ఎడ్మిట్ అయాను. అయితే చాకచక్యంగా రాత్రి తొమ్మిదిన్నర గంటలకు హాస్పటల్ వొదిలి చిన్నకారులో 11 గంటలకు బెజవాడ చేరగలిగాను. యిక్కడ మూడు గంటలు వుండి తిరిగి నాలుగున్నర గంటలకు చిన్నకారులో మచిలీపట్నం చేరుకుని హాస్పటల్‌కి వెళ్ళి ఏమీ ఎరగనట్లు బెడ్ మీద వున్నాను. మొన్న ప్రకాశరావు చేసింది అదే!

ఎలిబీ కోసం అక్కడ హాస్పటల్‌లో చేరి డ్యూటీలోవున్న వాళ్ళకు మస్కా యిచ్చి బెజవాడచేరి పార్టనర్ సూర్యంతో తాగించి-హత్యచేసి - తిరిగి మచిలీపట్నం చేరుకున్నాడు. వస్తూ వస్తూ ఆ వైద్యశాల నుంచి ఓ పైర్ ఆఫ్ గ్లౌసు తెచ్చుకున్నాడు. అవి అక్కడి డ్రసింగ్ రూమ్‌లో సులభంగా దొరుకుతాయి. అందుకే ఫింగర్ ప్రింట్స్ దొరకంది. యిక ఆలస్యం అనవసరం. ఆ తర్వాత నీ యిష్టం!" తాపీగా అన్నాడు కృష్ణ

వెంటనే అరెస్ట్ చేయబడిన ప్రకాశరావు ముందు కొంచెం దబాయించినా-నేరం నుంచి తప్పించుకోలేకపోయాడు-వాస్తవాన్ని వొప్పుకోక తప్పలేదు

అయితే నేరం వొప్పుకున్నంత మాత్రాన శిక్షపడకా తప్పదు! ❋

## ఫొటోలు



"అదేమిటోయ్ ఫొటోగ్రాఫర్ రచయిత్రుల సభకు తీసిన ఫొటోల్లో ఏ రచయిత్రి మొహమూ సరిగ్గా రాలేదు" చిరాకుపడింది కార్యదర్శి కామాక్షి.

"నేనేం చేయనండీ! వాళ్ళంతా వచ్చిన వాళ్ళ చీరలు, నగలు చూడ్డంలోనే మునిగిపోతే?" చెప్పాడు ఫొటోగ్రాఫర్.

-బి. వేణు (అనంతపూర్)